# బసవేశ్వర మహారాజ్‌కు పూజలు

భైంసా : బసవేశ్వర చిత్రపటాన్ని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి అందజేస్తున్న ప్రతినిధులు

భైంసా, అక్టోబర్ 20 : భైంసాలోని ఖత్‌గాం ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం బసవేశ్వర మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వర మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందులో ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మారుతి, నాయకులు తదితరులు ఉన్నారు.

**విగ్రహావిష్కరణకు ఆహ్వానం**

భైంసాటౌన్, అక్టోబర్ 20 : మండలంలోని మహాగాం గ్రామంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణకు రావాలని గ్రామ ఉత్సవ కమిటీ, హిందూవాహిని సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.

దీక్షల్లో పల్సి గ్రామ యువకులు

# తొమ్మిదో రోజు రిలే నిరాహార దీక్షలు

కుభీర్, అక్టోబర్ 20 : మండలంలోని పల్సి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ యువకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. మండలాన్ని సాధించేంత వరకు దీక్షలను కొనసాగిస్తామని మండల సాధన సమితి అధ్యక్షుడు కొట్టె సతీశ్, మీడియా కన్వీనర్ డోలేవార్ పోతన్న, భోజారాం తదితరులు పేర్కొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి

ఓటర్లకు పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముథోల్, అక్టోబర్ 20 : తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్ శ్రేణులు ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని రాంటెక్ గ్రామంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు ఏ దేశంలో లేవని పేర్కొన్నారు. మరోసారి బీఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వస్తే గ్రామాలు అద్భుతంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోతన్నయాదవ్, కోఆప్షన్ సభ్యుడు మగ్దూమ్, నాయకులు భుజంగ్ రావు, జైభీం, కిష్టయ్య, రవీందర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల ఉపయోగంపై వర్క్‌షాప్

మాట్లాడుతున్న వీసీ వెంకటరమణ, ముఖ్య అతిథులు

బాసర, అక్టోబరు 20 : ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన మెటీరియల్‌గా మార్చే ప్రక్రియపై శుక్రవారం బాసర ట్రిపుల్ ఐటీలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్జీయూకేటీ బాసర, ఈపీటీఆర్ఐ గచ్చిబౌలి, హైదరాబాద్ ఆధ్వర్యంలో సంయుక్తంగా చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా టీ వాణిప్రసాద్ ఐఏఎస్ డీజీ పీటీఆర్ఐ, డా. సుజాత సైనిస్ట్ హాజరయ్యారు. వీరు ప్రపంచ స్థాయిలో ప్లాస్టిక్ వ్యర్థాలు, కాలుష్యంపై ఆర్థిక, సామాజిక అభివృద్ధి, సాంకేతిక మెరుగైన పరిష్కారాలను సూచించే అంతర్జాతీయ ఒప్పందాలు, వెబ్‌లను పరిశీలించారు. వీసీ వెంకటరమణ విస్తారమైన ప్రకృతి దృశ్యం, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, సముద్ర కాలుష్యం, బయో మైనింగ్, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, బయో మెడికల్ వ్యర్థాలను పార వేసే విధానంపై మార్గనిర్దేశం చేశారు. ఆధ్యాప కులు వినోద్, రాకేశ్‌రెడ్డి, సృజన, మద్దెల సురేందర్ రెడ్డి, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో శనగ విత్తనాలు

కుభీర్, అక్టోబర్ 20 : మండలకేంద్రం కుభీర్‌లోని సహకార సంఘంలో యాసంగి శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆ సంఘం సీఈవో ఎగ్గం క్రాంతి కుమార్ తెలిపారు. 25 కిలోల బస్తా రూ.1825 ధర ఉంటుందని తెలిపారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అవసరం ఉన్న వారు తీసుకెళ్లాలన్నారు.

# పెద్దమ్మ ఆలయంలో మహాచండీయాగం

దేగాంలో మహా చండీయాగంలో పాల్గొన్న దంపతులు

భైంసాటౌన్, అక్టోబర్ 20 : మండలంలోని దేగాం గ్రామ పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం ఆలయ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మహాచండీ యాగం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. మహా చండీయాగంలో దంపతులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎం లింగం, వైస్ చైర్మన్ పీ దత్తు, నరేశ్, సురేశ్, భోజారాం పాటిల్, నాని, రాము, పోతన్న పాల్గొన్నారు.

# దుర్గామాతకు ప్రత్యేక పూజలు

కుంటాల, అక్టోబర్ 20 : శరన్నవరాత్రుల సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రతిష్ఠించిన దుర్గామాత మండపాల వద్ద భక్తులు రోజు ఉదయం, సాయంత్రం పూజలు చేస్తున్నారు. కొందరు భక్తులు దుర్గామాత దీక్షలు చేపట్టారు. రోజు మండపాల వద్ద అన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేస్తున్నారు.

కుంటాలలో దుర్గామాత విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

# ఉదారి మళ్లీ మనిషిలోకి పుస్తకావిష్కరణ

భీంపూర్, అక్టోబర్ 20 : ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి డాక్టర్ ఉదారి నారాయణ రాసిన మళ్లీ మనిషిలోకి కవితా సంపుటిని శుక్రవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కే శివారెడ్డి ఆవిష్కరించారు. ప్రముఖ కవులు నాళేశ్వరం శంకర్, సంగిశెట్టి శ్రీనివాస్, గుడిపాటి, కందుకూరి శ్రీరాములు, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శివారెడ్డి

# లారీ దగ్ధం

సోన్, అక్టోబర్ 20 : జాతీయ రహదారిపై నిలిచి ఉన్న ఓ లారీని మరో లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో మంటలు చెలరేగి ఓ లారీ దగ్ధమైన ఘటన నిర్మల్ మండలం మేడిపల్లి గ్రామ సమీపంలో జరిగింది. నిర్మల్ రూరల్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం... చెన్నై నుంచి ఉత్తరప్రదేశ్‌కు టూవీలర్ టైర్లతో వెళ్తున్న లారీ నిర్మల్ మండలంలోని నీలాయిపేట్ శివారులో జాతీయ రహదారిపై ఆగి ఉన్న మరో లారీని బలంగా వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో టైర్ల లోడుతో ఉన్న లారీకి ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు ఫైర్ ఇంజిన్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. లారీలో ఉన్న కొత్త టైర్ల లోడు పూర్తిగా కాలిపోవడం వల్ల రూ. 26 లక్షల వరకు నష్టం జరిగింది. నిర్లక్ష్యంగా జాతీయ రహదారిపై ఎలాంటి ఇండికేటర్ లేకుండా రోడ్డుపై నిలిపి ఉంచిన లారీ యజమానిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కరంజి(టీ) అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

భీంపూర్, అక్టోబర్ 20 : భీంపూర్ మండలం కరంజి(టీ) అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు శుక్రవారం తనిఖీలు చేశారు. అలాగే పెన్‌గంగ ఒడ్డున ఉన్న గుబ్‌డి, అంతర్గాం, తాంసి(కే), వడూర్ శివార్లలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పెన్‌గంగలో నాటుపడవల ద్వారా వచ్చిపోయేవారిని తనిఖీ చేశారు. సీఐ నరేశ్ ఆధ్వర్యంలో ఎస్ఐ లాల్‌సింగ్ నాయక్ పెట్రోలింగ్ చేస్తున్నారు.

# ఇంట్లోకి దూరిన అడవిపంది

భీంపూర్,అక్టోబర్ 20 : భీంపూర్ మండలం సరిహద్దు గ్రామం అంతర్గాంలో శుక్రవారం ఓ ఇంట్లో అడవిపంది హల్‌చల్ చేసింది. గ్రామస్తుల స్పందనతో ఎవరికీ ముప్పువాటిల్లలేదు. అంతర్గాం గ్రామానికి చెందిన ఏ పాండురంగ్ కుటుంబీకులతో కలిసి చేనులో పనికి వెళ్లాడు. చేను పక్కనే, పెన్‌గంగ దగ్గర ఉన్న పాండు ఇంట్లో మధ్యాహ్నం వారి తొమ్మిదేళ్ల కూతురు లక్ష్మి పిల్లలతో కలిసి ఆడుకుంటున్నది. ఇదే సమయంలో పెన్‌గంగ చేను వైపు నుంచి అడవిపంది ఇంట్లోకి వచ్చింది. ఇది చూసి బాలిక భయపడ్డ కేకలు వేయడంతో సమీపంలోనే ఉన్న హనుమాన్ మందిరం వద్ద గ్రామస్తులు అక్కడికి చేరు కొని అడవిపందిని తరిమివేశారు. పిల్లలు ప్రమాదం నుంచి బయటపడ్డారు. తలిదండ్రులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.